# India-Turkmenistan Foreign Office Consultations

January 13, 2021

## భారత్-తుర్క్‌మెనిస్థాన్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జనవరి 13, 2021

భారత్ మరియు తుర్క్‌మెనిస్థాన్‌ల మధ్య 4వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 13 జనవరి 2021న వర్చువల్ పద్ధతి ద్వారా జరిగాయి. భారత్ పక్షానికి సెక్రటరీ (పశ్చిమ) శ్రీ వికాస్ స్వరూప్ నేతృత్వం వహించగా, తుర్క్‌మెనిస్థాన్ పక్షానికి ఆ దేశ విదేశీ వ్యవహారాల ఉప మంత్రి గౌరవనీయ శ్రీ వేపా హాజీవేవ్ సారథ్యం వహించారు.

రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రక్షణ, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక, విద్య మరియు దౌత్యపరమైన సహకారం సహా ద్వైపాక్షిక సంబంధాల్లోని విభిన్న అంశాలను సమగ్రంగా సమీక్షించేందుకు ఈ సంప్రదింపులు ఒక అవకాశాన్ని కల్పించాయి.

పరస్పరం ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి అలాగే ఐక్య రాజ్యసమితి (యూఎన్) మరియు బహుళపక్ష వేదికల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి అంగీకరించాయి.

స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో ఈ చర్చలు జరిగాయి. పరస్పరం ఆమోదనీయమైన తేదీలో 5వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులను నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**

**జనవరి 13, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.